



# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు : 04


# సమిష్టి సహకారంతో సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు

- లక్షలాదిగా భక్తులు తరలివస్తున్నారు
- ఉత్సవాలపై సీఎం ప్రత్యేక శ్రద్ధ
- బాబా స్మారకార్థం రూ.100ల నాణ్యం
- ఇదే ఒరవడి ప్రతి యేట కొనసాగిస్తాం
- శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.జె.రత్నాకర్

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** శతజయంతి ఉత్సవ ఏర్పాటులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, సత్య సాయి సేవా సంస్థలు, సత్యసాయి విద్యాసంస్థల్లోని పూర్వ విద్యార్థులు, భక్తులు, సాధారణ ప్రజలు ఎవరికి తోచిన రీతిలో వారు సమిష్టి గా శతాబ్ది ఉత్సవాల విజయవంతం కొరకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్. జె .రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఈ ఏడాది వేడుకలలో గ్లోబల్ భాగస్వామ్యం విస్తరించిందని, ప్రపంచవ్యాప్తంగా భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రతిధ్వనిస్తోందన్నారు . ఫిజీ ఐలాండ్లో నిర్వహించిన శోభాయాత్ర నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద భక్తులు స్వామి చిత్రపటాన్ని తీసుకెళ్లడం, న్యూయార్క్లో టైమ్స్ స్క్వేర్ వరకు స్వామి ప్రదర్శనలు జరుగుతుండడం చూస్తే ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎలా స్పందిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందన్నారు. భారతదేశంలోని మెట్రో రైళ్లలో సైతం స్వామి సందేశాలు ప్రసారం అవుతున్నాయని, భగవాన్ సత్యసాయిబాబా బోధనలైన "లవ్ ఆల్ సర్ ఆల్"... "హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్"... అనే సత్యసాయి సందేశం ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులను ప్రేరేపిస్తున్నదన్నారు. సత్య సాయి శతజయంతి వేడుకలు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో మహద్భావంగా ప్రారంభమయ్యాయని, దేశ విదేశాల నుండి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నడంతో సందడి సందడి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఒక ప్రత్యేక మంత్రుల కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం మంత్రులతోను, ప్రభుత్వ యంత్రాంగం తో నిత్యం సమీక్షిస్తూ ఉత్సవాల విజయ వంతానికి ప్రత్యేక చొరవ చూపడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలియ జేశారు. ఏడాది కాలంగా శతజయంతి వేడుకలకు ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేస్తూ వస్తున్నామని ఆ కృషి ఫలితంగా నేడు భక్తులకు స్వాగతం పలికేందుకు ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ నుండి కర్ణాటక నాగేపల్లి వరకు రంగురంగుల

మిగతా 4లో....

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 17 ప్రభాతవార్త** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున రెడ్డి, ఆనంద్, రమేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 395 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, డిఎండబ్ల్యుఈ రామసుబ్బారెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, మార్కెట్ డిఎం పెన్నేశ్వరి, మైన్స్ డిడి ఆదినారాయణ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిపిపి రద్దు చేసే వరకు పోరాడుతాం

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



సంతకాల సేకరణలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 17 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే నిర్ణయం మార్చుకునే వరకు వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురం రూరల్ పంచాయితీ నాయకులు మహేష్ ఆధ్వర్యంలో జెఎన్టియుఏ వద్ద ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సంతకాలను సేకరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. విజనున్న నేతగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేశారన్నారు. వైద్య విద్య బలోపేతం చేయడమే కాకుండా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని చేపట్టి 7 కళాశాలలు పూర్తి చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ కళాశాలలు పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే నిర్ణయం తీసుకోవడం సిగ్గు చేటు అన్నారు. పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వైద్య కళాశాలలు వెళ్తే పేదలకు వైద్య సేవలు అందకపోవడమే కాకుండా, పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందన్నారు. ప్రజా మద్దతుతో పిపిపి విధానం ప్రభుత్వ మెడలు వంచైనా రద్దు చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి తలారి రంగయ్య సైతం దీక్షా శిబిరానికి వచ్చి సంతకం చేశారు. కార్యక్రమంలో నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, వైసిపి సిఇసి సభ్యులు మీసాల రంగన్న, రాష్ట్ర కార్యదర్శి బిసి.రమేష్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఓబిరెడ్డి, ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, ఉప సర్పంచు సుమిత్ర, వైసిపి నాయకులు శ్రీనివాసులు, విజయ్, ప్రభాకర్, విల్సన్, ప్రతాప్, సాయిచరణ్, హర్ష, బబ్లూ, విష్ణువర్ధన్, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, నాయకులు సుబ్బారెడ్డి, నాగార్జున రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేష్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# ధర..! రైతు గండె దడ..!

- ❖ పెట్టుబడి కూడా రాని పరిస్థితి.
- ❖ జిల్లాలో రూ. 840 కోట్లకు ధరాఘాతం
- ❖ తాడిపత్రి ప్రాంతంలో తగ్గిన రూ. 80 కోట్ల రాబడి

## అరటి రైతు ఆక్రందన.. అరణ్య రోదన...



అరటి దిగుబడులను బీడుభూముల్లో పారేస్తున్న రైతులు

**తాడిపత్రి, నవంబరు17, ప్రభాతవార్త** పంటః అరటి, జిల్లాలో సాగు విస్తీర్ణంః సుమారు 35 వేల ఎకరాలు, తాడిపత్రి ప్రాంతంలో సాగు విస్తీర్ణంః2,600 ఎకరాలు, ఎకరాకు పెట్టుబడిః రూ. 1.5 లక్షలు, దిగుబడిః 20 టన్నులు, టన్ను ధరః రూ. 8 వేలు. ప్రతిఫలంః సొంత భూమి ఉన్న రైతులకు అరకొర గిట్టుబాటు, కౌలు రైతులకు రూ. 25 వేల నుంచి 30 వేల వరకు నష్టం.

విపణిలో డజను(1.5 కిలో) అరటిపండ్లుః రూ. 45 లు, అంటే కిలో రూ. 30 లు లెక్కన టన్నుః 30 వేలు. కానీ రైతుకు దక్కుతోంది.రూ. 3 వేలు నుంచి రూ. 8 వేలు మాత్రమే. అంటే అన్నదాత నుంచి అమ్మకందారుని వద్దకు వచ్చే సమయానికి టన్నుకు దాదాపు రూ. 20 వేల నుంచి రూ. 27 వేలు దళారులు మింగేస్తున్నారన్న మాట.

**ఃమొక్కల్లో మోసం.** పెనుభారంగా మారిన పెట్టుబడులు. పీడించే చీడపీడలు. ఆపై ప్రకృతి చిన్నచూపు. ఇలా అన్నింటిని జయించి రేయింబవళ్లు కంటికి రెప్పలా కాపాడి అన్నదాతలు పండించిన పంటలకు ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా ఆశించిన ధర లభించడం లేదు. జిల్లాలో అరటి దిగుబడులకు కొద్ది రోజులుగా తగ్గుతున్న ధరలు అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కష్టానికి తగ్గ ఫలితం దక్కని కర్షకులు కంటిమీద కునుకులేక తల్లడిల్లుతున్నారు. కలసిరాని కాలం..జూదంలా మారిన వ్యవసాయం. రెక్కల కష్టానికి ఫలితం అప్పులు..అవస్థలు. ఇలాంటి పరిస్థితుల్లోనూ తమకు తెలిసింది వ్యవసాయమే కావడంతో కర్షకులు వేరే దారిలేక కష్ట నష్టాలను భరిస్తూ సాగునే నమ్ముకొని ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అరటి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. గిట్టుబాటు ధర లేక కంటికి రెప్పలా కాపాడుకున్న అరటి పంటను కళ్లెదుటే కూల్చేసుకుంటున్నారు. జిల్లాలో దాదాపు 35 వేల ఎకరాలు, ముఖ్యంగా తాడిపత్రి ప్రాంతంలో కూడా దాదాపు 2,600 ఎకరాల్లో అరటి సాగు చేసిన రైతుల వేదన అరణ్య రోదనగా మారింది.



కాపుతో పాటు మూడో పంటను యంత్రాలతో తొలగిస్తున్న అన్నదాతలు

**ఃజిల్లాలో రూ. 800 కోట్లకు ధరాఘాతం.**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 35 వేల ఎకరాల్లో అరటి సాగు చేయగా రూ. 525 కోట్లు పెట్టుబడికి ఖర్చయ్యింది. ఎకరాకు సగటున 20 టన్నుల దిగుబడి వంతున 7 లక్షల టన్నులు రాగా..టన్ను రూ.8 వేలు ధర పలుకుతుంటే వచ్చే రాబడి రూ. 560 కోట్లు. అంటే పెట్టుబడి పోనూ అన్నదాతలకు 35 వేల ఎకరాలకు మిగులుతోంది కేవలం రూ. 35 కోట్లు. వీరిలో 50 శాతం పైగా కౌలు రైతులే. కౌలు ధర సగం పోతే సగటున మిగిలేది ఎకరాకు రూ. 5 వేలు. ఇక రెండో పంటయితే ఆ రాబడి కూడా గగనమే. గతేడాది ఇదే సమయంలో పలికిన ధర రూ. 20 వేలు కాగా ఆ లెక్కన రైతులకు రాబడి రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. కానీ నేటి ధరలతో పోల్చితే వస్తోంది కేవలం రూ. 560 కోట్లు వస్తోంది. అంతా సవ్యంగా ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్నదాతలకు రూ. 840 కోట్లు మిగిలేది. అంటే వారు గతేడాదితో పోల్చితే నష్టపోతోంది సుమారు. 840 కోట్లు. తాడిపత్రి ప్రాంత రైతులైతే 2,600 ఎకరాలకు దాదాపు రూ. 80 కోట్లు అంటే మొత్తం జిల్లా వ్యాప్తంగా పోల్చుకుంటే 10 శాతం ఇక్కడి రైతులే నష్టపోతున్నారన్నమాట.

**అధిక దిగుబడే అన్నదాతలను ముంచుతోందా..!**

దేశవ్యాప్తంగానే గాక రాష్ట్ర వ్యాప్తంగా కూడా సాగు విస్తీర్ణం పెరిగి ఎక్కడికక్కడ అరటి దిగుబడులు ఎక్కువగా ఉండటం కూడా అరటి ధర పడిపోవడానికి కారణమని కొందరు కర్షకులు అభిప్రాయపడుతున్నారు. సరఫరా విపరీతంగా పెరిగిపోవడంతో సహజంగానే డిమాండ్ తగ్గిందని వారు చెబుతున్నారు. గతేడాది ధరలను పోల్చుకొని ప్రతి ఒక్క రైతు అరటి సాగువైపు మొగ్గు చూపడంతో సాగు విస్తీర్ణం ఊహించని స్థాయికి చేరుకుంది. మూడు కోతలకు సరిపడా అరటి సాగు చేసే రైతులు రెండో పంటను టన్ను ధర రూ. 3 వేల వంతున దళారులను ప్రాధేయపడి అమ్ముకోవాల్సి వస్తోంది. మరి కొందరు రైతులైతే పంట చెట్టుమీదనే పక్వానికి వస్తుండటంతో విధిలేని పరిస్థితిలో పడగొట్టేస్తున్నారు. ఒక్క తాడిపత్రి ప్రాంతంలోనే దాదాపు 20 ఐషర్ వాహనాల్లో పట్టే పక్వానికి వస్తున్న పంట దిగుబడిని పారబోస్తున్నారు. కొందరు రైతులు కౌలుకు తీసుకొని మరీ 50 నుంచి 70 ఎకరాల్లో ఈ అరటి పంటను సాగుచేసి నేటి ధరలను తలచుకొని ఆందోళనకు గురవుతున్నారు. చెట్టుమీదనే పక్వానికి రావడం, సిగటోగా తెగులు వంటి సమస్యలు రైతులను మరింత వేదనకు గురిచేస్తోంది.



ట్రాక్టర్లతో పంటలను తొలగించుకుంటున్న రైతులు



**ఃప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి.**

**- వెంకటరాముడు యాదవ్, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు**

ఏటా అరటి దిగుబడులతో పాటు మంచి గిట్టుబాటు ధర వస్తుండటంతో తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో అరటిని సాగుచేశారు. ఎకరా రూ. 35 వేల వంతున కౌలుకు తీసుకొని మరీ అరటిని సాగుచేశారు.నేడున్న ధరల నేపథ్యంలో పెట్టుబడి రావడం కూడా గగనంగా మారింది. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి అరటి రైతులను ఆదుకోవాలి.



# శత జయంతికి విస్తృత ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), నవంబర్ 17, ప్రభాతవార్త** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ వేడుకలు నవంబర్ 13 నుండి ప్రారంభమై 23 వరకు పుట్టపర్తిలో అద్భుతంగా జరగనున్నాయని ఆయన సోమవారం ఒక ప్రకటనలో వివరించారు. భగవాన్ శతజయంతి ప్రధాన కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేయనున్నారని, అలాగే భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు పుట్టపర్తి క్షేత్రానికి 96,250 మంది భక్తులు విచ్చేశారని, వారిలో చాలామంది సాయి100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. శనివారం నాడు కేంద్ర మంత్రి పియూష్ గోయల్, భారత ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయ్ తదితరులు పుట్టపర్తి సందర్శించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 19 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 1,101 మంది యాత్రికులు వాటిని వినియోగించుకున్నారని తెలిపారు. అదనంగా 232 మంది యాత్రికులు వివిధ బస్సుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, సాయి నగర్ క్రికెట్ గ్రౌండ్, అమూల్య లేఅవుట్, పరేడ్ గ్రౌండ్, ఆనంద్ విలేజ్, సందీప్ బేల్యూ, చెరుకూరి గ్రౌండ్, బుక్కపట్నం రోడ్డు, కమ్మవారిపల్లి తదితర పది ప్రదేశాలు ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 94,795 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం అందించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 24,400 మందికి తాత్కాలిక వసతి కల్పించినట్లు తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ వాహనాలలో 12 అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్, 26 బేసిక్ లైఫ్ సపోర్ట్ వాహనాలను సిద్ధం చేశారు. అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు , వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.


# నేడు గవర్నర్, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ రాక

**పుట్టపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య, హెచ్ ఆర్ డి, ఐటి ఎలక్ట్రానిక్ శాఖామంత్రి నారా లోకేష్ లు మంగళవారం పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటలకు రాజ్ భవన్ నుండి గవర్నర్ బయలుదేరి 3 50 గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారాని అక్కడి నుండి ప్రత్యేక విమానంలో సాయంత్రం 5 :20 గంటలకు పుట్టపర్తి శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నట్లు తెలియజేశారు.

సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రశాంతి నిలయం శ్రీనివాస అతిథి గృహంకు చేరుకొని రాత్రికి అక్కడే బస చేయనున్నట్లు తెలిపారు. అలాగే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 05: 20 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారని తెలిపారు. ఆయన శ్రీనివాస అతిథి గృహంలో బస తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ మధ్యాహ్నం 3:30 గంటలకు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నుంచి బయలుదేరి ప్రత్యేక పుట్టపర్తి విమానాశ్రయానికి సాయంత్రం 5:20 గంటలకు చేరుకున్నట్లు తెలిపారు. ఆయన పుట్టపర్తి రూరల్ పరిధిలోని కప్పల బండ గ్రామంలో ఏపీఐఐసీ లేఔట్ సందర్శించనున్నట్లు తెలియజేశారు. వీరు 19వ తేదీన ప్రధానమంత్రి పర్యటనలో పాల్గొంటారని అధికార వర్గాలు తెలియజేశాయి. కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకోనున్నట్లు తెలుస్తున్నది.

# శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు నేడు సీఎం..రేపు ప్రధాని మోదీ రాక











విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న పుట్టపర్తి



- పుట్టపర్తిలో హిల్వ్యూ స్టేడియంలో జరిగే సభలో ప్రధాని ప్రసంగం
- ప్రధాని చేతులు మీదుగా పలు పథకాల ప్రకటనకు సన్నాహాలు..?
- విద్యుత్ దీపాలతో వెలిగి పోతున్న పుట్టపర్తి - చిత్రావతి నడి ఒడ్డున ఆకట్టుకుంటున్న లేజర్ షో
- ప్రభుత్వ పరంగా భగవాన్ సత్యసాయి జయంతి వేడుకలకు భారీ సన్నాహాలు

**అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇతర అతిరథ మహారథులు ఎందరో పాల్గొననున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీ పుట్టపర్తికి వస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 19వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించనున్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. అయితే శ్రీభగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించడం ఒక ఎత్తైతే, జయంతి ఉత్సవాలకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 19వ తేదిన ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుని పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి బాబా సమాధిని సందర్శిస్తారు. తదనంతరం పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంకు చేరుకుని శ్రీ సత్యసాయి విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా పలు పథకాలను ఆవిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మహిళా విద్యార్థినీలకు ఉపయోగపడే విధంగా ఒక స్కీంను ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా కొంత మంది రైతులను ఎంపిక చేసి పాడి ఆవులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తరుపున శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడు కలను ప్రతిష్టగా తీసుకుని నాణ్యాలు, స్టాంపులు ఆవిష్క రించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా ఏం కార్యక్రమాలు చేపడతారు, ఏ పథకాలు ఆవిష్కరిస్తారన్నది ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు పర్యటనలకు సంబంధించి కూడా అధికారికంగా పర్యటన వివరాలను ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి

మిగతా 4లో....

02ATP27_02ATP27.qxd 17-11-2025 PM 11:03 Page 1



## 27, 28లలో ఏపి రైతు సంఘం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

బెలుగుప్ప, నవంబర్ 17 ప్రభాతవార్త



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నవంబర్ 27, 28న గార్లదిన్నెలో జరుగు 13వ రైతు సంఘం అనంతపురం జిల్లా మహాసభలను జయప్రదం చేయండని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు పిలుపునిచ్చారు. సోమవారం బెళుగుప్ప మండల కేంద్రంలోని హమాలి కార్యాలయం వద్ద రైతు సంఘం జిల్లా మహాసభ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు మాట్లాడుతూ.. రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్, జిల్లా రైతు సంఘం నాయకులు, జిల్లా నలుమూలల నుండి రైతు ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. ఈ మహాసభలో జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. రైతు సంఘం జిల్లా మహాసభల సందర్భంగా 27వ తేదీ గార్లదిన్నెలో ర్యాలీ బహిరంగ సభ జరుగును కావున జిల్లాలో ఉన్న రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షులు బాబు, స్థానిక నాయకులు బికె బీమన్న, మరెన్న, వెంకటేశులు, మల్లి, తిమ్మప్ప, పాతన్న, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మఠం నాగరాజుకు నివాళి అర్పించిన మండల కన్వీనర్



నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని సుగేపల్లి గ్రామానికి చెందిన మఠం నాగరాజు అనారోగ్యంతో సోమవారంఉదయం స్వర్గస్థులయ్యారు విషయం తెలుసుకుని కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలి నేని సురేంద్రబాబు గారి ఆదేశాలు మేరకు బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములునాయకులతో కలిసి వెళ్లి నాగరాజు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ, తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్ జడ్పిటిసి ప్రభావతి సర్పంచ్ వనిత మల్లికార్జున మార్కెట్ యార్డ్ నెంబర్ విరుపాక్షి డీలర్ నల్లమల్ల డీలర్ సీనప్ప తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధంపై అవగాహన కల్పిస్తున్న ఈవో పిఆర్డి

బ్రహ్మసముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త



పారిశుద్ధం పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామమునందు డిప్యూటీ ఎంపిడిఓ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పారిశుధ్యం,త్రాగు నీటి సక్రమ ఉపయోగం పైన పంచాయతీ కార్య దర్శి నందిని సర్పంచి గోవిందప్పలతో అవగాహనకార్యక్రమం నిర్వహించ డం జరిగింది ఈ కార్య క్రమంలో ౖపచాయిత్ సెక్రటరీ,నందిని, సర్పంచ్ గోవిందప్ప, తెదేపాకు తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరు స్వామి డీలర్ లచ్చన్న, హనుమంతప్ప, బోయ నగేష్, బోయ మల్లికార్జున, బోయపాలన్న, స్వచ్ఛభారత్ కార్మికుడు నాగరాజు వాటర్ మెన్ హనుమంతప్ప, మహేష్, గంగయ్య, బోయపాలన్న మరియు గ్రామ ప్రజలు కు అవగాహన కల్పించటం జరిగినది.

## ఘనంగా ఎద్దుల జాతర

కుందుర్పి, నవంబర్ 17, ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలో సోమవారం ఎద్దుల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారు ప్రాంతంలో కట్టెలతో మంటలు వెలిగించి భక్తిశ్రద్ధలతో మంటలు చుట్టు ఎద్దులను ఊరేగించారు. కార్తీక మాసంలో పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆనవాయితీగా ఈ జాతరను జరుపుకుంటున్నట్లు ప్రజలు తెలియజేశారు. ఈ జాతరలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురాకులపల్లిలో మంచి నీటి ఎద్దడి.. కష్టాల్లో గ్రామస్తులు

కంబదూరు, నవంబర్ 17, ప్రభాతవార్త



రోడ్డు పైనే ఉన్న పైప్ లైన్

కంబదూరు మండలం కూరాకులపల్లి గ్రామంలోని పలు కాలనీల్లో మంచినీటి సమస్య నెలకొని ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిరోజు నీటి కోసం నానా తంటాలు పడుతున్నామన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ కాలనీలోని ఓ వీధికి పంచాయతీ ద్వారా వచ్చే నీటి సరఫరా కూడా పూర్తిగా నిలిచిపోవడంతో వృద్ధులు, మహిళలు కిలోమీటర్ల దూరం నడిచి నీరు తేవాల్సి వస్తోంది. కనీసం ఇంటి అవసరాల కోసం కూడా నీరు దొరకడం కష్టంగా మారిందని కాలనీ వాసులు అంటున్నారు.నీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పిన అధికారుల జాడేలేదని మండిపడుతున్నారు .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## దివ్యాంగుల పింఛన్ల పరిశీలన వాయిదా ఎంపీడీవో ధనుంజయనాథ్

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త



ఎంపీడీవో ధనుంజయనాథ్

ఈనెల 19 20 21వ తేదీలలో దివ్యాంగుల పెన్షన్ల లబ్ధిదారులు పరిశీలన నిమిత్తం రావాలని నోటీసులు పొందిన వారికి ఈ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని కళ్యాణదుర్గం ఎంపీడీవో ధనుంజయనాథ్ తెలిపారు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ పుట్టపర్తి సత్యసాయి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది దివ్యాంగుల పెన్షన్ల పరిశీలనకు వచ్చే డాక్టర్ల బృందం పుట్టపర్తిలో జరిగే కార్యక్రమ విధులకు హాజరు అవుతున్నారని కావున ఆయా తేదీలలో నిర్వహించ తలపెట్టిన దివ్యాంగుల పెన్షన్ల పరిశీలన కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించి మరలా ప్రకటించే తేదీలలో డాక్టర్ల ఎదుట హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## బాలయ్యను కలిసిన వైసీ చంద్రశేఖర్

హిందూపురం నవంబర్ 17 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బాలకృష్ణకు జ్ఞాపిక అందజేస్తున్న వైసీ చంద్రశేఖర్

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ సుగురు ఆంజనేయ స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్ సోమవారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు వైసీ చంద్రశేఖర్ నరసింహ స్వామి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం సుగురు ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఏకశిలా విగ్రహ ఏర్పాట్లగురించి ఎమ్మెల్యే వైసీ చంద్రశేఖర్‌ను అడిగితెలుసుకుని అభినందించారు.

## అన్నదానానికి వైసీ చంద్రశేఖర్ విరాళం

హిందూపురం టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త



డిఇ రమేష్‌కు విరాళం అందజేస్తున్న వైసీ చంద్రశేఖర్.

హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నుండి అయ్యప్ప మాలధారణ భక్తులకు 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది ఈ సందర్భంగా సుగురు ఆంజనేయ స్వామి పాలకమండలి అధ్యక్షుడు వైసీ చంద్రశేఖర్ మొదటి రోజు అయ్యప్ప మాల ధారణ భక్తుల అన్నదానానికి సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్, అన్నదాన కమిటీ అధ్యక్షుడు డి,ఇ రమేష్ కు 15000 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వైసీ చంద్రశేఖర్ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అన్నదాన కమిటీ అధ్యక్షుడు రమేష్ తదితరులు దాత వైసీ చంద్రశేఖర్ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకై ఎమ్మెల్యేకు వినతి

**బాలయ్యను కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి**

హిందూపురం టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బాలకృష్ణ కు వినతి పత్రం అందజేస్తున్న శ్రీదేవి

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మూడురోజుల పర్యటన నిమిత్తం హిందూపురం నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా సోమవారం వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీదేవి, చిలమత్తూరు వడ్డెర సంఘం నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిలమత్తూరు మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని శ్రీదేవి ఎమ్మెల్యేను కోరగా ఎమ్మెల్యే వెంటనే సానుకూలంగా స్పందించినట్లు శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కోట్లు సంపాదిస్తున్న తెదేపా అక్రమ మట్టి దందా

**జై భీమ్ బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిందనూరు నాగరాజు**

బొమ్మనహాళ్ నవంబర్ 17 (ప్రభాతవార్త)



సిందనూరు నాగరాజు

రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలో తెదేపా నాయకుల అక్రమ మట్టి దందా కోట్ల రూపాయల అక్రమ ఆదాయాన్ని తెచ్చి పెడుతూ ఉందని జై భీమ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు సోమవారం విలేకరుల సమావేశంలోఆరోపించారు. మీడియా కోడై కూసిన ఎంత మాత్రం పట్టించుకోకుండా బరితెగించి అక్రమ మట్టిని పొరుగు రాష్ట్రానికి తరలిస్తూ కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటున్నారు. మీడియాలో వార్తలు వస్తూనే ఉంటాయి ఎవరూ పట్టించుకోవద్దు అంటూ సాక్షాత్తు ముఖ్య నాయకుడే తన అనుచరులకు ధైర్యం చెప్పి దందా చేయిస్తున్నట్లు ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారని మాకు సమాచారం అందుతూ ఉంది అన్నారు. ఈ విషయాన్ని బహుజన సమాజ పార్టీ ఎన్నోసార్లు మీడియా ముఖంగా ప్రశ్నించినప్పటికీ సహజ వనరుల దోపిడీని ఎంత మాత్రం ఆపకుండా రోజు రోజుకూ బరితెగించి అక్రమ మట్టి దందాను మరింత ఎక్కువ చేస్తూ పెద్ద ఆదాయ మార్గంగా పరిగణించి దండుకుంటున్నారు. ఒకవైపు హిరేహాళు మండలంలో వందలాది టిప్పర్లతో భారీ యంత్రాలతో చేస్తున్న మట్టి దందాను ఎన్నోసార్లు బట్టబయలు చేసిందన్నారు. బహుజన సమాజ్ పార్టీ, అదేవిధంగా ఇసుక దందాను కంకర దందాను కూడా బట్టబయలు చేసిందన్నారు. సంబంధించిన అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. ప్రెస్ మీట్ లు పెట్టినా అధికారులకు ఫిర్యాదు చేసినా మీడియా మొత్తం కోడై కూసినా తెదేపా నాయకుల సహజ వనరుల దోపిడీ మాత్రం ఎంత మాత్రం తగ్గింది లేదు కానీ ఇంకా పెరుగుతూనే ఉంది. వెనకేసుకొచ్చే మీడియా కూడా ఈరోజు ఈ దందాలను ఎండగడితే ఉన్నారంటే ఈ అద్భుతం ఏ స్థాయికి చేరుకున్నాయో ఆలోచించాలని ప్రజలకు మనవి చేస్తున్నాను. సంబంధించిన అధికారులు ఇప్పటికైనార్ చర్యలు తీసుకోవాలని లేదా బహుజన సమాజ్ పార్టీ నేరుగా రంగంలోకి దిగి అడ్డుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నామన్నారు.

## స్వచ్ఛ గ్రామ పంచాయతీ పై శిక్షణ కార్యక్రమం

బొమ్మన హాల్,నవంబర్17 (ప్రభాతవార్త)



ఎంపీడీవో విజయభాస్కర్

బొమ్మలహాల్ ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ గ్రామ పంచాయతీ పై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయభాస్కర్ సోమవారం తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంశంపై ఈనెల 18, 19, 21, తేదీల్లో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. 18వ తేదీన పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులకు ఉప సర్పంచ్లకు 19వ తేదీన మహిళ సంఘాల లీడర్లకు 21వ తేదీన గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఉపసర్పంచులు మహిళా సంఘాల లీడర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## వీరశైవ సంఘం ఆధ్వర్యంలో హోమాలు

హిందూపురం నవంబర్ 17 ప్రభాతవార్త



హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం



మహాదేవునికి మహిళల హారతులు

వీరశైవ సంఘం అక్కమహాదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ బజార్ లోని బసవేశ్వర శివాలయం వద్ద కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక హోమాలు నిర్వహించారు. మూడుకోట్ల శివ పంచాక్షరి నామాజపాలు పూర్తయిన సందర్భంగా ఈ హోమాలు నిర్వహించినట్లు మహిళా సంఘం అధ్యక్షురాలు ముద్దమ్మ, పార్వతి తదితరులు తెలిపారు. అదేవిధంగా మహిళలు మహాదేవునికి సామూహికంగా హారతులు పట్టారు. ఓం నమశ్శివాయ.. పంచాక్షరి మంత్రంతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వీరభద్రప్ప, కార్యదర్శి ఉమేష్, కోశాధికారి సంపత్ ఇతర సంఘం ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

## దుర్గమ్మ ఆలయ నిర్మాణంకు విరాళం వితరణ



విరాళం అందజేస్తున్న మండల కన్వీనర్

డి.హిరెహాళ్ నవంబరు 17 ప్రభాతవార్త

రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచనల మేరకు దుర్గమ్మ దేవాలయం నిర్మాణం కు తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి విరాళం వితరణ చేశారు. సోమవారం డి.హిరెహాళ్ మండలం నాగలాపురం గ్రామం లో దుర్గమ్మ దేవాలయం నిర్మాణం కోసం అసెంబ్లీ ఎన్నికల ముందు ఆలయ నిర్మాణంకు ఎస్సీ కాలనీవాసులు విరాళం కోరడం జరిగింది. మండల కన్వీనర్ చేతుల మీదుగా దుర్గమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.40000లు ఎస్సీ కాలనీ దేవాలయ కమిటీ సభ్యులు దుర్గప్ప, ఉలగప్ప, జంబన్న, నాగార్జున లకు ప్రాణం అందించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం తెదేపా నాయకులు గోవిందు, మాజీ ఎంపీటీసీలు వెంకటేష్, హనుమంతు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం మండల కన్వీనర్ కు సన్మానం

డి.హిరెహాళ్ నవంబరు 17 ప్రభాతవార్త



మండల కన్వీనర్ ను సన్మానిస్తున్న సిబ్బంది

మండల ప్రజా పరిషత్ సిబ్బంది తెలుగుదేశం మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ని సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల నూతనంగా ఎంపికైన కన్వీనర్ ను మర్యాదపూర్వకంగా ఎంపీడీవో దాస్ నాయక్ ఆధ్వర్యంలో ఈ ఓ పి ఆర్ డి యోగానంద పాలనాధికారి బలరాంరావు లతో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, సిబ్బంది నారాయణస్వామి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కవులు రాసిన ప్రతి ఒక్కటి మన చరిత్రకు జ్ఞాపకాలే

**గ్రంథాలయ అధికారి మల్లికార్జున**

కనేకల్లు నవంబర్ 17 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారి మల్లికార్జున

58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగ సోమవారం కణేకల్ శాఖ గ్రంథాలయంలో కవుల గురించి విద్యార్థులకు తెలుపుతూ అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయులు ఇనాయతుల్ల మరియు ధర్మరాజు విచ్చేసారు . అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ఇనాయతుల్ల మాట్లాడుతూ, తెలుగు ప్రాచీన కవులు నన్నయ్య, తిక్కన, పోతన వంటివారు కాగా, ఆధునిక కవులలో జాషువా, శ్రీశ్రీ వంటివారు ఉన్నారు అని, ఒక్కో క కవి కి ఒక్కో విభిన్న రచన శైలి ఉంటుంది అని తెలియజేసారు. కావిత్రయం శ్రీ నన్నయ, తిక్కన్న, మరియు ఎర్రప్రగడ సంస్కృత మహాభారతమును తెలుగులోకి అనువదిస్తే, పోతన శ్రీమద్ భాగవతమును తెలుగులోకి అనువాడించారని తెలియజేసారు. అలాగే ఆధునిక కవులలో గుర్రం జాషువా, శ్రీ శ్రీ, మొదలగు వారు ప్రసిద్ధులు అని తెలియజేసారు. ప్రతి ఒక్క విద్యార్థి తెలుగు కవిత్వం మీద సాహిత్యం మీద మక్కువ పెంచుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రంలో గ్రంథాలయాధికారి డి. మల్లికార్జున, ఉపాధ్యాయులు ఇనాయతుల్ల ధర్మరాజు గ్రంథాలయ పాఠకులు నాగరాజు శ్రీవాలి , శీనా విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో కృషి ఫలితమే గ్రంథాలయాల స్థాపన

గుంతకల్లు, నవంబర్ 17 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలుగు పండిట్ బి.జ్యోతి

ఎందరో నాయకుల కృషి ఫలితమే గ్రంథాలయాల స్థాపన జరిగిందని తెలుగు పండిట్లు వెంకటేశ్వర్లు, బి.జ్యోతి అన్నారు. పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు. సోమవారం నిర్వహించిన కవి సమ్మేళనం సెమినార్‌లో వారు మాట్లాడుతూ పుస్తకం తరగని జ్ఞానాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పుస్తకం భూషణం లాంటిదని చదవడం వలన వారి జీవన విధానం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారిని గ్రంథాలయ అధికారిని కే. సుజాత శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్లు ఆదిలక్ష్మి, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంపై శిక్షణ కార్యక్రమం

**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

డీపీఆర్సీ, ఎల్ఎస్‌డీజీ తీమ్-5లో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం అనే అంశానికి సంబంధించి మండలస్థాయి శిక్షణ ఈనెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు 3 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ శిక్షణకు గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, మండల రిసోర్స్ పర్సన్లు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, స్వయం సహాయక సంఘాల వీవోఏలు, సభ్యులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి 18వ తేదీన మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, 19న బుధవారం శిక్షణకు స్వయం సహాయక సంఘాల వీవోఏలు (గ్రామ పంచాయతీకు ఇద్దరు చొప్పున) సంఘాల గ్రూపు సభ్యులు (గ్రామ పంచాయతీకు ఇద్దరు చొప్పున) హాజరుకావాల్సి ఉంటుందన్నారు. 20న గురువారం శిక్షణకు మండల రిసోర్స్ పర్సన్లు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు అందరూ హాజరు కావాల్సి ఉంటుందని ఎంపీడీవో వివరించారు.

## శ్రీ వీరనాగమ్మ ఆలయంలో అన్నసంతర్పణ

కనేకల్లు నవంబర్ 17 ప్రభాతవార్త



దేవాలయంలో అన్నదానం నిర్వహిస్తున్న స్థానికులు

కనేకల్ మండల కేంద్రం బస్టాండ్ ప్రక్కన వెలసిన శ్రీ వీరనాగమ్మ అమ్మవారి దేవాలయంలో కార్తీక సోమవారం అమ్మవారికి కురుబ గంగాధర జయమ్మ దంపతుల వారి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు, అనంతరం అన్న సంతర్పణ గావించారు, ఈ కార్యక్రమంలో ఆలూరు చిక్కన్న,హమాలీ గంగాధర వారి ఫ్యామిలీ మరియు భక్తులు పాల్గొన్నారు.

## గోరంట్ల శివారులో...అక్కమ్మ ఆలయ నిర్మాణానికి నాంది

**- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి**

గోరంట్ల, నవంబర్ 17 ప్రభాతవార్త



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి

మండలంలో కదిరి రోడ్డు తిప్ప రాజుపల్లి దగ్గర మొదటి సారిగా అక్కదేవతల గుడి నిర్మాణ శంకు స్థాపన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా అక్కమ్మ గార్ల ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పనుల ప్రారంభానికి నాంది పలికారు. అనంతరం ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణిని కార్యక్రమాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ఎస్వి నారాయణ, మల్లికార్జున, డాక్టర్ పెద్దన్న, డీలర్ త్యాగరాజు, సురేష్‌గౌడ్, సుబహాన్, మనిశేఖర్‌రెడ్డి, వీరఅమరనాథ్, బొలెరో శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి ఫిర్యాదు

గుత్తి, నవంబర్ 17 ప్రభాతవార్త



కమీషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీల్లో తాగునీటి సరఫరా అధ్వానంగా ఉందని, వీధిదీపాలు వెలగడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వారు ఆరోపించారు. తక్షణం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకప్ప, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, హేమలత, నారాయణ, నూర్‌హసన్, సంజీవ్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో కార్తీక మాసం పూజలు

**-ఏడు పడగల నాగేంద్రునికి ప్రత్యేక అభిషేకాలు**
**-మహిళలకు దుర్గాదేవి శేషవస్త్రాలు పంపిణీ**
**-లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రామానందన్**

లేపాక్షి, నవంబర్ 17 ప్రభాతవార్త



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీదుర్గా పాప నాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో కార్తీకమాసం పూజలు ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలోని పంచలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లుదుర్గాదేవి, వీరభద్రస్వాములకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఏడుపడగల నాగేంద్రుడు చుట్టుకుని ఉన్న శివలింగానికి గంగాభిషేకము, పంచామృతాభిషేకాలను ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు గంటల పాటు శివలింగానికి ఆలయ కమిటీచైర్మన్ కరణంరామానందన్ నేతృత్వంలో పూజలు ఘనంగాజరిగాయి. ఈసందర్భంగా శివలింగాన్ని వివిధరకాల పుష్పాలతో అందంగా అలంకరించి మహా మంగళహారతిని ఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం గావించారు. దాదాపు 1600 మంది మహిళలకు దుర్గాదేవి శేషవస్త్రాలను ఛైర్మన్ పంపిణీ చేశారు. అదేవిధంగా భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, కౌన్సిలర్లు దుర్గానవీన్, అంజలి రమేష్‌రెడ్డి, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన పార్టీ కన్వీనర్ చిన్న ప్రవీణ్, నాయకులు రమేష్‌రెడ్డి, బేవినహల్లి ఆనంద్, పార్థసారథి, ఆదిమూర్తి, దుర్గా నాని, వెంకటలక్ష్మి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఆలయ ఈఓ నరసింహమూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

03ATP17_03ATP17.qxd 17-11-2025 PM 11:04 Page 1



తహశీల్దార్ కార్యాలయం వద్ద

# రైతు ఆత్మహత్య యత్నం..!

రైతును అడ్డుకున్న పాత్రికేయులు



తహసిల్దార్ వద్ద కన్నీరు పెట్టుకున్న బాధితులు

**నార్పల నవంబర్ 17, ప్రభాతవార్త**

తహశీల్దార్ కార్యాలయంలో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసారు. పాత్రికేయులు అడ్డుకుని బాధితునికి విచారించి న్యాయం చేయాలని తహశీల్దార్ తెలిపారు. నార్పలలో సోమవారం ఫిర్యాదు దినోత్సవం సందర్భంగా రైతు (అనాథ శవాలమోసే )కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి దంపతులు తహశీల్దార్ కార్యాలయంలో పురుగుల మందు తీసుకుని వచ్చారు. తమకు రెవిన్యూ అధికారులు అన్యాయం చేశారని కన్నీటి పర్యంత మయ్యారు. రెవిన్యూ అధికారులు న్యాయం చేయక పోతే తమకు చావే శరణమన్నారు. గత 2012 లో రెవిన్యూ అధికారులు భూ పంపిణీ కింద(ఆనాథ శవాల మోసే) కృష్ణారెడ్డి కుటుంబానికి 3 ఎకరాల ఇచ్చారని, అప్పటి నుండి కుటుంబం పంటపెట్టుకుంటూ వస్తున్నామని గత సంవత్సర కాలంగా పులుసలనుతల గ్రామస్తులు దౌర్జన్యంగా మా భూమి ఆక్రమించి తమను పంట పెట్టుకోకుండా అడ్డు పడుతున్నారన్నారు. వారికి ఎలాంటి హక్కు పెపర్లు లేకున్నా కేవలం అర్జితోనే ఆర్డీఓ కోర్టులో కేసు వేసాన్నారు. రెవిన్యూ ధికారులు తమ భూమినీ హోల్డ్ లో పెట్టారన్నారు. భూమి వారికి ఎలాంటి పేపర్లు హక్కు పత్రాలు లేకున్నా వారి మాటలు విని, మాకు 12 ఏళ్లగా డి పట్టా, పట్టాదారు పాసుబుక్కులు, వాటిమీద లోన్లు, రైతు భరోసా ఇస్తున్నా, తమకు భూమి లేకుండా హోల్డ్ పెట్టారని తమకు అన్యాయం జరిగిందని బాధితులు వాపోయారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తీవ్రమైన ఆందోళన చేశారు. తమకు ప్రభుత్వం భూమి ఇచ్చిన మాకు ఆన్లైన్ లేకుండా చేయడం దారుణమన్నారు. ఎలాంటి రికార్డులు లేకపోయినా ప్రత్యర్థి ఫిర్యాదుతోనే తనకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన చెందారు. ఒక స్థాయిలో పురుగుల మందు తాగి కుటుంబం ఆత్మహత్య ప్రయత్నం చేసారు. అక్కడున్న పాత్రికేయులు, సిపిఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఈవిషయంపై తహశీల్దార్ అరుణకుమారి ఇలా ఎందుకు జరిగిందని బాధితులు నిలదీశారు. తాము కేవలం ఆర్డీఓ ఆదేశాలు మాత్రమే పాటించమని ఈవిషయం విచారణ చేస్తామని రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూములలోకి వచ్చి పరిశీలించి తగిన న్యాయం చేస్తామని తహశీల్దార్ అరుణకు.ఆర్ హామీ ఇచ్చారు

## అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున



సి.మల్లికార్జున

**శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా అరటి రైతులకు గిట్టుబాటు ధర టన్ను 22 వేల రూపాయలతో ఉద్యాన శాఖ కొనుగోలు చేయాలని, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 3.14 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేశారని, వాటిలో అరటి ఎక్కువ ఎకరాలలో లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేయడం జరిగిందని అయితే దళారులు, వ్యాపారస్తులు కుమ్మక్కై అరటి 22 వేలకు పడిపోయేలా చేయడంతో దీంతో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా ప్రకటించమని, రైతులకు మాత్రం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేక పోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల ఉద్యాన పంటలు పూర్తిగా ధరలు లేక రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచారన్నారు. ఇప్పటికైనా జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా చేసి అన్ని విధాలుగా ఉద్యాన రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మండల పూజలు ప్రారంభం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, నవంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక పాతూరు చెరువు కట్టపై వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మండల పూజలు సోమవారం నుంచి ప్రారంభించామని, అలాగే నేటి నుంచి 41 రోజులపాటు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ సాయి అయ్యప్ప సేవ సమాజం తాత్కాలిక అధ్యక్షులు గజేంద్రమోహన్ తెలిపారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభం అనంతరం మీడియాతో గజేంద్రమోహన్ మాట్లాడారు. 41 రోజులపాటు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. అలాగే డిసెంబర్ 5వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలను శబరిమల ప్రధాన మంత్రి బ్రహ్మశ్రీ కంఠరారు రాజీవ్ తంత్రి, ఆయన శిష్య బృందంచే నిర్వహిస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాలలో అయ్యప్ప భక్తులు విరివిగా పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## కూడేరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

**కూడేరు, నవంబర్ 17 ప్రభాతవార్త**

కూడేరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు మాట్లాడుతూ.. కూడేరు మండలం నుండి మరుట్ల, కమ్మూరు, జల్లిపల్లి, కొర్రకోడు, కరుట్లపల్లి గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి వరకు చదివి రోజూ అనంతపురం జిల్లా కేంద్రానికి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించుటకు రాకపోకలు కొనసాగించాల్సి వస్తుందన్నారు. ఉదయాన్నే విద్యార్థులు టిఫిన్ కూడా చేయకుండా పల్లెల్లో బయలుదేరి కూడేరుకు చేరుకోవాల్సి వస్తుందన్నారు. అక్కడి నుండి అనంతపురం రావడానికి బస్సుల కోసం వేచి చూడాల్సివస్తుందని అదేవిధంగా బస్సులు నిత్యం రద్దీగా ఉంటున్నా కూడా విద్యార్థులు బస్సులో నిలబడి, ఇరుక్కొని రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు ఆటో బస్సు చార్జీల ఆర్థిక భారం భరించలేక పల్లెటూర్ల నుండి విద్యార్థులు చదువు మధ్యలోనే మానేస్తున్నారని కావున ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే కూడేరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేందుకై చొరవ చూపాలని, పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయవలసిందిగా అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న




సహకార వారోత్సవాల్లో పాల్గొన్న సింగిల్‌విండో అధ్యక్షులు కేశన్న

**బుక్కరాయసముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సింగిల్ విండో అధ్యక్షులు సి. కేశన్న అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సొసైటి నందు సహకార సంఘం వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న తోపాటు ఎడిసిసి బ్యాంకు మేనేజర్ పనికుమార్, సూపర్వైజర్ భరత్, సీఈఓ ముస్తాఫా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీటవేసిందన్నారు రైతుల అభివృద్ధి కొరకు అన్నదాత సుఖీభవా కింద రెండవ విడుత రూ,7000 రూపాలయలను త్వొరలోనే రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. పెట్టుబడి సహాయం కింద రైతులకు అందజేస్తామన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు పీఎసిఎస్ ఘనంగా నిర్వహించామన్నారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకుంటూ కొత్తరుణాలను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సిబ్బంది కొండారెడ్డి, నందిని, రైతులు పూల నారాయణస్వామి, సుబ్బరాయుడు, తదితిరులు పాల్గొన్నారు.

హంద్రినీవా కాలువలో గల్లంతైన

## ప్రభుత్వ డాక్టర్ మృతదేహం లభ్యం



ప్రభుత్వ డాక్టర్ కార్తీక్‌రెడ్డి మృతదేహం

**ఆత్మకూరు నవంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పంపనూరు సమీపాన గల హంద్రీనీవా కాలువలో ఆదివారం గల్లంతైన ప్రభుత్వ డాక్టర్ కార్తీక్‌రెడ్డి(35) మృతదేహం లభ్యమైందని స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. బెలుగుబ్బ మండలం దుద్దేకుంట గ్రామానికి చెందిన కార్తీక్‌రెడ్డి బెలుగుబ్బలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తునా న్నడని తెలిపారు. కార్తీకమాసం వన భోజనాల కోసం పంపనూరు వచ్చి హంద్రీ-నీవా కాలువలో దిగడంతో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో మునిగిపోయి గల్లంతైన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో గజ ఈతగాళ్లు, పలువురు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది గాలింపు చేపట్టగా పంపనూరు గ్రామానికి 3 కిలో మీటర్ల దూరం వద్ద మృతదేహం సోమవారం లభ్యమైందని ఎస్ఐ తెలిపారు. మృతదేహన్ని చూసిన భార్య, బంధువులు శోకసముద్రంలో మునిపోయారు. ఘటనా స్థలంలో డాక్టర్ మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోదనలు కంటితడి పెట్టించాయి. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం పోలీసులు తరలించారు.

## గార్లదిన్నె రోడ్డుపై దారుణ ప్రమాదం..



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమాదేవి

**గార్లదిన్నె నవంబర్ 17ప్రభాత వార్త**

గవర్నమెంట్ ఇళ్ల సంబంధిత పనుల కోసం రమాదేవి తన భర్త, మరిదితో కలిసి స్కూటీపై ఉదయం పామిడి నుంచి శింగనమల వెళ్లారు. పని ముగించుకొని తిరిగి పామిడికి వస్తుండగా గార్లదిన్నె మండల కేంద్రంలోని తిమ్మంపేట వద్ద జాతీయ రహదారిపై ఈ దారుణ ప్రమాదం జరిగింది. స్కూటీపై వస్తున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన ఐచర్ వాహనం స్కూటీని ఢీకొట్టడంతో రమాదేవి రోడ్డుపై పడిపోయారు. వెంటనే వేగంగా దూసుకువచ్చిన అదే వాహనం ఆమెపై నుంచి వెళ్లిపోవడంతో రమాదేవి అక్కడికక్కడే మృతి చెందారు. రమాదేవి భర్త, మరిదికి తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్ కి తరలింపు. మృతురాలు రమాదేవికి వికలాంగుడైన భర్త, 6 సంవత్సరాల బాలుడు ఉన్నారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు..

## వైసీపీ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకావతురెడ్డి

**బుక్కరాయసముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త**



నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేస్తున్న వైసీపీ నాయకులు

హిందూపురం వైఎస్సార్ సీపీ కార్యలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజనాథు ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు నల్లబ్యాడ్జిలతో ఆగ్రహం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గువ్వల శ్రీకాంతురెడ్డి మాట్లడుతూ ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా పక్కనబెట్టి కూటమి ప్రభుత్వం అణిచివేత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. హిందూపురం ఘటన కూటమి నేతల అసహనం దౌర్జన్యానికి నిదర్శనమన్నారు.

ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్షపార్టీ కార్యాలయాల పై దాడులు చేయడం ప్రజాస్వామ్యం సైనేరుగా దాడి చేసినట్టేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారం, అరాచకాలు రోజు రోజుకి పెరిగి పోతున్నాయి. ప్రజలను భయపెట్టే రాజకీయం ఎంతకాలం సాగదని పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శంచారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచు పార్వతి, పూల నారాయణస్వామి, మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వరికూటి కాటమయ్య, పూల రంగా, రాయల్ రంగా, నిమ్మల భాస్కర్, రోటరీపురంనాగ, నాగరాజు, కాల్వసాయి, నాగలింగా, సూరి, రమేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలకు జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎంపిక..

**కూడేరు, నవంబర్ 17 ప్రభాతవార్త**

కూడేరుమండల పరిధిలోని మరుట్ల రెండవ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న శ్రవణ్ కుమార్ సాఫ్ట్ బాల్ జిల్లా టీమ్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ తెలియజేశారు. నవంబర్ 22వ తేదీ నుంచి తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ పాఠశా ల పిఈటీ ప్రభాకర్ ను, క్రీడా కారుడిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నియంత పాలనను ఉపేక్షించం

- హిందూపురంలో బాలకృష్ణ పిఏదే రాజ్యం

- వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ విమర్శ



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి యువజన విభాగం నేతలు

**అనంతపురం సిటీ, నవంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నియంత పాలనను, ఉపేక్షించే ప్రసక్తి లేదని వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ హెచ్చరించారు. హిందూపురంలో వైసిపి కార్యాలయంపై టిడిపి మూకల దాడికి నిరసనగా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్రజాస్వామికంగా టిడిపి గూండాలు వైసిపి కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారన్నారు. ఈ ఘటనను పరిశీలించేందుకు వెళ్తున్న అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఇతర నేతలను అక్కడకు వెళ్లకుండా అడ్డుకుని పోలీసులు వెనక్కి పంపడం సరైన పద్ధతి కాదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా టిడిపికి అనుకూలంగా వ్యవహరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ అభివృద్ధిని పూర్తిగా విస్మరించడమే కాకుండా అక్కడ పిఏల రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ఘటనను పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.

## జనరేటర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 17 ప్రభాతవార్త**



గుర్తు తెలియని వ్యక్తి జనరేటర్లులో మృతి

అనంతపురం టౌన్, సాయి నగర్ మొదటి క్రాస్ లో గల భారతి హాస్పిటల్ ముందర గల మహీంద్రా జనరేటర్ లోకి ఈనెల ఎనిమిదో తేదీ రాత్రి 7.52 గంటలకు గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు 55 60) వెళ్ళినట్లు సీసీ కెమెరాలలో రికార్డు అయిందని టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు , సోమవారం ఉదయం 10 గంటలకు సదరు జనరేటర్ నుంచి దుర్వాసన రావడంతో సాయి నగర్ వీఆర్వో రాజారెడ్డి అక్కడికి వెళ్ళి సదరు జనరేటర్ లోపలికి వెళ్ళిన మగ మనిషి మరణించినట్లు ధృవీకరించుకొని ఇచ్చిన పిర్యాదు పై కేసు రిజిస్టర్ చేసుకొని సదరు మరణం కరెంట్ షాక్ తో మరణించినట్లు ప్రాథమికంగా తెలుస్తుందన్నారు. మరణించిన వ్యక్తి వయస్సు సుమారు (55 60 ) ఉండవచ్చు న ని పూల డిజైన్ తో కూడిన బ్లాక్ కలర్ ఆఫ్ షర్ట్, ఇంగ్లీషు అక్షరాలు కలిగిన బ్లాక్ కలర్ షాట్, తల గుండు మాదిరిగా ఉండి, నలుపు తెలుపు వెంట్రుకలు కొద్దిగా ఉన్నవి. 5.ఎత్తు 4.6 అడుగులు, చామన ఛాయ రంగుతో ఉన్నాడుఎవరైనా సదరు వ్యక్తిని గుర్తు పడితే 9440796806 ఫోన్ కు చేయగలరని సీఐ చెప్పారు.

పాన్ మసాలా, గుట్కా అక్రమ రవాణా పై

## విజిలెన్స్ అధికారులు దాడులు ఆకస్మిక తనిఖీలు

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 17 ప్రభాతవార్త**

అనంతపురము జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి వైబిపిటిఏ. ప్రసాద్‌కు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు విజిలెన్స్, ఎన్ కోర్స్ మెంట్ అధికారులు మరియు జీఎస్టీ అధికారులు సంయుక్త బృందం, అనంతపురం లోని ఎన్‌హెచ్ 44 రోడ్ డి మార్ట్ దగ్గర వాహన తనిఖీ చేయుచుండగా ఒక ఈచర్ వాహనంలో పాక్షిక



స్వాధీనం చేస్తున్న పాన్ మసాలా,గుట్కా

బిల్లులతో కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణా రాష్ట్రమునకు 120 గన్ని బ్యాగులలో పాన్ మసాలా, గుట్కా ఐటమ్స్ పాక్షిక బిల్లులతో తరలిస్తున్నం దులకు వాహనంతో పాటు జప్తు చేశారు. వీటి విలువ 31.20 లక్షలుగా నిర్ధారించారు. జప్తు చేసిన పాన్ మసాలా, గుట్కా ఐటమ్స్ సంబంధిత కమర్షియల్ ట్యాక్స్ అధికారులకు తదుపరి చర్య నిమిత్తం అప్పగించారు. ఈ తనిఖీలను ఎస్. జమాల్ బాష, కే. రాకేష్, అసిస్టెంట్ కమిషనర్, శ్రీ యం. అనిల్‌కుమార్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

**అనంతపురం రూరల్, నవంబర్ 17 ప్రభాత వార్త**

అనంత రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తహసీల్దార్ మోహన్ కు మార్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజర య్యారు. రూరల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమ స్యలపై ప్రజల నుంచి అర్జీలు తాసిల్దార్ మోహన్ కుమార్, స్వీకరిం చారు. ప్రజల సమస్యలు పరిష్కారించడానికే ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కార్తిక మాసం సందర్భంగా నాగలగుడ్డం శివునికి ప్రత్యేక పూజలు

**శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో సోమవారం కార్తిక మాసం సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో పున:నిర్మించిన శివునికి, ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వ హించారు. అనంతరం వచ్చిన భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామస్తులు భజన పోటీలు నిర్వ హించారు.



భజన చేస్తున్న గ్రామస్తులు

## గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా 4వ రోజు గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు



గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, బాలికలు

**అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 4వ రోజు సోమవారం మహిళా, బాలల గ్రంథాలయంలో విద్యార్థులతో, పాఠకులతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎస్‌బిఎన్ రిటైర్డ్ ప్రిన్సిపల్ రమేష్ నారాయణ, రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకె రామలింగయ్య, రిటైర్డ్ తెలుగు పండిట్ రియాజుద్దీన్ అహ్మద్‌లు విచ్చేసిన ప్రముఖ రచయిత రమేష్ నారాయణ, పౌర గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు, పాఠకులు ఏ విధంగా వాటిని వినియోగించుకోవాలి, సెమినార్లు, రచయితలు యొక్క సందేశాలు, గురించి పాఠకులకు, బాలబాలికలకు వివరించారు. ప్రముఖ రచయిత రమేష్ నారాయణ రచయిత సందేశాల గురించి మాట్లాడుతూ.. రచయితల సందేశాలు వారి రచనల ద్వారా లేదా బహిరంగ ప్రసంగాల ద్వారా వ్యక్తీకరించబడతాయని చాలా మంది రచయితలు తమ రచనల ద్వారా లేదా సందేశాల ద్వారా జీవితానికి సంబంధించిన ముఖ్యమైన పాఠాలను, నైతిక విలువలను అందిస్తాంన్నారు. సెమినార్లు, రచయితల సందేశాలు అనేవి సమాచార మార్పిడికి, జ్ఞానాన్ని పంచుకోవడానికి, వ్యక్తులను ప్రేరేపించడానికి ముఖ్యమైన వేదికలన్నారు. సాంప్రదాయ ఉపన్యాసాల మాదిరి కాకుండా, సెమినార్లలో పాల్గొనేవారు చురుకుగా చర్చలలో పాల్గొనవచ్చు, ప్రశ్నలు అడగవచ్చని, ఇవి తరచుగా వృత్తిపరమైన అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని నిర్దిష్ట నైపుణ్యాలపై శిక్షణను అందిస్తాయని, తెలుగు సాహిత్యంపై కూడా జాతీయ సెమినార్లు నిర్వహించబడతాయన్నారు. ఇవి భాషాభివృద్ధి, సాహిత్య పరిరక్షణకు దోహదం చేస్తాయని విద్యార్థులకు, పాఠకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు, పాఠకులు, మహిళా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీ పంచాయితీలోని ప్రాథమిక పాఠశాలలో పేరుకుపోయిన చెత్తా చెదారం శుభ్రం

**అనంతపురం రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త**




పాఠశాల ఆవరణలో చెత్తాచెదారంను శుభ్రం చేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాజ్ కాలనీ పంచాయతీలోని ముత్యాలమ్మ కాలనీ లో ప్రాథమిక పాఠశాలలో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని పంచాయతీ అధికారులు సోమవారం శుభ్రం చేయించారు. వాటితో పాటు డ్రైనేజ్ కాలువలను శుభ్రం చేయించి పాఠశాల ఆవ రణం చుట్టూ బ్లీచింగ్ వేయించారు. ఈ స్కూల్‌లో పిచ్చి మొక్క లు పంచాయతీ అధికారులు శుభ్రం చేయించడంతో అటు పాఠశాలలో విద్యను బోధించే విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డ్వాక్రా మహిళలు రుణాల లావాదేవీలు తెలుసుకోవాలి

- ఎంపీటీసీ మహబూబ్ బీ.

**అనంతపురం రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త**



డ్వాక్రా సంఘ సమావేశం లో పాల్గొన్న ఎంపీటీసీ మహబూబ్ బీ.

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని డ్వాక్రా మహిళలు బ్యాంకులో పొందిన రుణాల లావాదీవాల వివరాలను కచ్చితంగా తెలుసు కోవాలని ఎంపీటీసీ మహబూబ్ బీ డ్వాక్రా మహిళలకు తెలిపారు. సోమవారం పంచాయతీలోని చంద్రబాబు నగర్ లో మహిళా సంఘం వెలుగు సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూపు సభ్యులకు డ్వాక్రా రుణాలు కచ్చితంగా లావాదేవీలు చేసుకోవాలని డ్వాక్రా మహిళలకు తెలియజేశారు. మరియు సి సి తిరుపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ సోలార్ సబ్సిడీ ద్వారా బ్యాంకు వారు రుణాలు ఇస్తున్నారు కనుక ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డ్వాక్రా మహిళలకు తెలియజేశారు.

## ఎన్ ఆర్ ఎరువుల దుకాణానికి షోకజ్ నోటీస్ జారీ

**అనంతపురం రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త**

అక్టోబర్ 30వ తేదీ అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ, కళ్యాణ్ దుర్గం రోడ్ లోని ఎన్ ఆర్ ఎరువుల దుకాణంలో అనధికారికంగా గుర్తించిన 24 లక్షల ఎరువులను సీజ్ చేసి 6 ఏ కేసు నమోదుచేయడమైనది ఈ 6 తి కేసు పై అనంతపురం కలెక్టర్ ఎరువుల దుకాణం వారికి ఈ24 లక్షలఅనధికారిక ఎరువులను ఎందుకు ప్రభుత్వం పరము చేయరాదో తెలపాల్సిందిగా షోకాజ్ నోటీసులో ఇవ్వడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

### పబ్లిక్ నోటీస్

శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం టౌన్, సత్యసాయి నగర్‌లోని, 271648కి చెందిన గుంపు విష్ణువర్ధన్ S/o జి.వెంకటేష్ అనే వ్యక్తి మీసేవా పోర్టల్‌లో నం. MLD 012500587649 ద్వారా దరఖాస్తు చేసుకోవడం ద్వారా ధర్మవరం టౌన్ పోలీస్ స్టేషనుకు వచ్చారని మరియు ధర్మవరం టౌన్, సత్యసాయి నగర్‌లోని, నం.27 1648కి చెందిన తన తండ్రి గుంపు వెంకటేష్ వయస్సు 51 సంవత్సరాలు అని, ధర్మవరం టౌన్, సత్యసాయి నగర్లోని డోర్ నెం.271648 మరియు 271649 సర్వే నెం.598, ప్లాట్ నెం.29 ద్వారా 0.02 సెంట్ల భూమిని వంశ పారంపర్యంగా బదిలీ చేశారని మరియు డాక్యుమెంట్ నెం.5900/2025 ద్వారా తనపై రిజిస్టర్ చేసుకున్నారని ఇది ధృవీకరిస్తోంది. ఇంకా 24.10.2025న ఉదయం 11.00 గంటలకు సత్యసాయి నగర్‌లోని తన ఇంటి నుండి కాలేజ్ సర్కిలుకు ఆటోలో వెళుతుండగా, రిజిస్టర్ డాక్యుమెంట్ నం.2899/2002లోని ప్లాట్ ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు పట్టుకుని మార్గమధ్యలో తన ప్లాటు డాక్యుమెంట్ పోగొట్టుకున్నాడు. లింక్ డాక్యుమెంట్ నం. 2899/2002 పైన రిజిస్టర్ చేయబడింది. పోగొట్టుకున్న డాక్యుమెంట్‌ని వెతకడానికి ప్రయత్నించినా ఫలించని పక్షాన పోలీస్ కానిస్టేబుల్ ద్వారా ప్రయత్నించడం జరిగింది. అయినా ఫలితం దక్కక పోవడంతో సంబంధిత అధికారుల ద్వారా నకిలీ పత్రాలను పొందమని నేను అతనికి సూచించడం జరిగినది.

**బి.నారాయణ, B.Com., B.L., అడ్వకేట్**
**ధర్మవరం, సెల్, 9391722899**

**IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE: ANANTAPURAMU.**
**ARBITRATION O.P. No.2/2025**
***BETWEEN:***

National Highways Authority of India, Rep. by its Project Director, Project Implementation Unit - Kadapa, having it's office at : D. No. 1/441/16, Behind Lakshmi Towers, Maruthi Nagar, Kadapa, YSR District, Andhra Pradesh - 516001. **.... Petitioner**

AND

District Collector- cum- Sole Arbitrator, Sri Sathya Sai District at Collectorate, Puttaparthi, Sri Sathya Sai District, Andhra Pradesh & 92 Others. **..Respondents**

**NOTICE TO APPEARANCE**

**TO:**

**1.** C.Venkataramappa (R-4), S/o : Rangappa, R/o.No.100-4 and 100-5, Gownivaripalli Village, Gorantla Mandal, Sri Sathya Sai District.

**2.** K. Raju (R-12), R/o : Sy. No. 101-1B, Gownivaripalli Village, Gorantla Mandal, Sri Sathya Sai District.

**3.** M/S Vibrama Developers Pvt. Ltd., (R-33), M.D. Panyam R, R/o : Sy. No. 107-2, Gownivaripalli Village, Gorantla Mandal, Sri Sathya Sai District.

పైన కనబరచిన కేసులో ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తము 25-11-2025 వ తారీఖున వాయిదా వేసినారు. కావున 25-11-2025వ తారీఖున ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టు యందు మీరు హాజరయ్యి, మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యడల కేసు మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఈ నోటిసు ద్వారా తెలియజేయుడమైనది.

*// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//*

ఇట్లు,

**శ్రీ. యం. నాగ శ్యామ్ కిరణ్, అడ్వకేట్, అనంతపురము. సెల్ నెం. 7382417512.**

# ప్రతి ఇంటికి ఒకరు ప్రచారకర్తగా ప్రభుత్వ పథకాలను వివరించాలి

## రాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం నవంబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ చేస్తున్న మంచిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి ఇంటికి ఒక్కరు ప్రచారకర్తగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. రాయదుర్గం లోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా విధ్వంసకర పాలనలో రాష్ట్రంచాలా వెనకబడిపోయిందన్నారు. చంద్రబాబు నిరంతర శ్రమ, కృషితో ఇప్పుడిప్పుడే అభివృద్ధి పట్టాలెక్కుతుందన్నారు. రాష్ట్రఆర్థికపరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ హామీలను ఏడాదిన్నరలోనే అమలు చేశామన్నారు.

ఇదే నేపథ్యంలో అభివృద్ధిలోనూ రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకుపోతోందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌బాబులదే ఆ ఘనతని మెచ్చుకున్నా రు. ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ పారిశ్రామిక వేతల సదస్సులో రాష్ట్రానికి సుమారు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిన ఘనత వారిదే అన్నారు. కూటమి ప్రగతి యజ్ఞాన్ని జీర్ణించుకోలేని జగన్ అండ్ కో కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగిస్తోందన్నారు.

# నసనకోట శివాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు





నసనకోట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, కార్తిక దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

**రామగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కార్తిక చివరి సోమవారం సందర్భంగా నసన కోటలోని పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివాలయంలో శివునికి ప్రత్యేకంగా పూజలు చేయించారు. గ్రామంలోని అతి పురాతన శివాలయంలో ఆమె పూజలు నిర్వహించిన కార్తిక దీపాలు వెలిగించారు. కార్తిక దీపాన్ని కోనేటిలో వదిలారు.

పలువురు భక్తులు ఆమెతోపాటు పూజల్లో పాల్గొన్నారు. శివాలయం ఎంతో పురాతనమైంది కావడంతో టిడిపి హయాంలో ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు.

# అనంతలో కార్తీక వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే కందికుంట





అనంతపురంలో తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనమొత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే, ఇతర నాయకుల దృశ్యాలు

**అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంజిల్లా తొగటవీర క్షత్రియసంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజన మహోత్సవంలోపాల్గొన్న కదిరి శాసనసభ్యులు కంది కుంటవెంకటప్రసాద్, అనంతపురం శిల్పారామం నేషనల్ పార్క్‌లో తొగటవీరక్షత్రియ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజన మహోత్సవంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, అనంతరం కుల గురువు రాష్ట్ర తొగట వీర క్షత్రియ సేవా సంఘ అధ్యక్షులు మోడెం విరాంజనేయప్రసాద్‌ని సన్మానించారు. ఈకార్యక్రమంలో తొగటవీర క్షత్రియసంక్షేమ సంఘం కుల పెద్దలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు నేడు సీఎం..రేపు ప్రధాని మోదీ రాక

**మొదటిపేజీతరువాయి..** నారా చంద్రబాబునాయుడు ఈనెల 18వతేదిన (మంగళవారం)సాయంత్రం పుట్టపర్తికి చేరుకునే అవకాశం కనిపిస్తోంది. సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బసచేసి బుధవారం ఉదయంపుట్టపర్తి ఎయిర్ పోర్టులో ప్రధానినరేంద్రమోదీకి స్వాగతం పలకనున్నారు. ప్రధానితోపాటు సీఎం భగవాన్ సత్యసాయి బాబా సమాధిని సందర్శించి బహిరంగ సభలో పాల్గొననున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారిక పర్యటన వివరాలు కూడా ప్రకటించలేదు. రాష్ట్ర డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ వేడుకలకు హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. విఐపిల అధికారుల పర్యటన వివరాలను గుట్టుగా ఉంచడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా శ్రీ భగవాన్ శ్రీసత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తి విద్యుత్ దీపాలతో వెలిగిపోతోంది. పుట్టపర్తి రైల్వే స్టేషన్ వద్ద నుంచి చిత్రావతి నది వద్ద వరకు విద్యుత్‌దీపాలను ఏర్పాటుచేయడంతో భక్తులను ఆకట్టుకుంటోంది. చిత్రావతి నదివద్ద జావెలుకాస్ బంగారం దుకాణం వారు ఏర్పాటు చేసిన లేజర్ షోలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. భగవాన్ సత్యసాయిబాబా జీవిత వృత్తాన్ని తెలియజేసే విధంగా లేజర్ షోలు ఉండటం విద్యార్థులను, భక్తులను ఆకట్టుకుంటోంది. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చేసిన ఆధ్యాత్మి ప్రసంగాలు, వివిధ మంచి కార్యక్రమాలతో ప్రపంచంలోనే ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తికి గుర్తింపు వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వరుస కరువులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు గుక్కెడు నీళ్ల ఇచ్చేందుకు ఊరూరా కోట్లాది రూపాయల ఖర్చుతో భారీగా శ్రీ సత్యసాయి మంచి నీటి పథకాన్ని అందించి ప్రజల హృదయాల్లో సత్యసాయిబాబా నిలిచిపోయారు. తన బోధనల ద్వారా ప్రపంచంలోని వివిధ దేశాల్లో భక్తులను సంపాదించారు. బాబా మరణం తర్వాత కూడా శ్రీ సత్యసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శ్రీ భగవాన్ సత్యసాయిబాబా సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమై ఆ మేరకు ప్రయత్నాలు చేసింది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపి శ్రీ భగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు పలు సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది భారీ ఎత్తున బాబా జయంతి వేడుకలకు రంగం సిద్ధమైంది. జిల్లా మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, పయ్యావుల కేశవ్, ఎంపిలు బికె.పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ తదితరులు సత్యసాయి బాబా జయంతి వేడుకలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పుట్టపర్తికి ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు తదితర అతిరథ మహారథులు వస్తుండటంతో అందరి కళ్లు పుట్టపర్తిపైన పడ్డాయి. ఈ నెల 23వ తేదిన భగవాన్ సత్యసాయిబాబా జయంతి ఉంది. ఆరోజు కూడా సీఎం చంద్రబాబునాయుడు ఇతర ముఖ్యులు పాల్గొనే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో పుట్టపర్తిలో సత్యసాయి జయంతి వేడుకలపై సమీక్ష నిర్వహించారు.

# సమిష్టి సహకారంతో సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు

**మొదటిపేజీతరువాయి..** విద్యుత్ దీపాలంకరణలతో పుట్టపర్తి సుందర శోభాయమానంగా తీర్చిదిద్దబడిందన్నారు. రోజుకు 40 వేల నుండి 50 వేల మంది బాబా మహా ప్రసాదం స్వీకరించినట్లు తెలియజేశారు. దేశ విదేశాలలో రికార్డు స్థాయిలో 220 కి పైగా సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను సత్యసాయి సంస్థల ద్వారా ఈ ఏడాది నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఏటా నిర్వహించే వేణుగోపాల స్వామి రథోత్సవం కార్యక్రమాన్ని ఇక నుండి శ్రీ సత్యసాయి రథోత్సవంగా పునరుద్ధరించడం జరిగిందన్నారు. నవంబర్ 19న జరిగే మహిళా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని భగవాన్ సత్యసాయి బాబా పేరుమీద వంద రూపాయల స్మారక నాణ్యం, పోస్టల్ స్టాంప్ విడుదల చేయనున్నట్లు రత్నాకర్ తెలియజేశారు. 22న జరిగే కాన్వకేషన్ కు ప్రధాన అతిథిగా భారత రాష్ట్రపతి పతి మర్ము, ఉపరాష్ట్రపతి హాజరుకానున్నట్లు తెలియజేశారు. అలాగే గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు పలు రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన నున్నట్లు తెలియజేశారు. భక్తుల రాకను సులభతరం చేయడానికి భారత ప్రభుత్వం సదరన్ రైల్వే తో కలిసి 45 ప్రత్యేక రైళ్లను , రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 300 ఆర్టిసి బస్సులను పుట్టపర్తికి నడుపుతున్నారనీ తెలిపారు. ఐక్యరాజ్యసమితి చీఫ్ సెక్రటరీకి శత జయంతి ఉత్సవాలకు ఆహ్వానం పంపగా ఆయన స్పందించి తాను కొన్ని కారణాలవల్ల హాజరు కాలేనని తెలియజేస్తూ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారన్నారు. ఇదే వరవడిని ఇకముందు కూడా కొనసాగించి ప్రతి ఏటా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు.

# డ్వాక్రా బజార్ స్టాల్స్‌ను సందర్శించిన మంత్రులు



డ్వాక్రా బజార్ స్టాల్స్ ను సందర్శించిన మంత్రులు



శ్రీదేవి గ్రూప్ డాన్స్ అకాడమీ అనంతపురం కళాకారులకు జ్ఞాపకాలు అందిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 17, ప్రభాతవార్త**

డిఆర్డిఏ పీడీ నర్సయ్య ఆధ్వర్యంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల నుండి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి విచ్చేసి శిల్పారామం సమీపంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా బజార్ స్టాల్స్ ను సోమవారం రాత్రి మంత్రుల బృందం ప్రత్యేకంగా సందర్శించింది. ఇందులో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ శతప్రసాద్, రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, రాష్ట్ర హెల్త్ మరియు వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కమిషనర్, జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్ వీర పాండియన్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు ఈ స్టాల్స్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే శిల్పారామంలో శ్రీదేవి గ్రూప్ కూచిపూడి డాన్స్ అకాడమీ అనంతపురం కళాబృందం చే నిర్వహించిన నృత్య రూపకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నృత్య రూపంలో పాల్గొన్న వారికి జ్ఞాపకలను బహుకరించారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

## -ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**



యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, డాక్టర్లు

రోగులకు మెరు గైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి డాక్టర్లకు సూచించారు. తాడిపత్రి పట్టణం లోని ప్రభుత్వాసు పత్రిలో సోమవా రం నిర్వహించిన కార్యక్రమానికి ఆసుపత్రి డెవలప్ మెంట్ సొసైటీ చైర్మన్ హోదాలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సిబ్బందితో సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రి బయట మూత్రశాలలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్లు, సిబ్బందితో కలిసి డిజిటల్ ఎక్స్ రేయూనిట్, ఐసియు మానిటల్ యూనిట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దాన్యం నిల్వ కొరకు గోదాములు ఏర్పాటు..

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



**కొత్తచెరువు నవంబర్ 17 ప్రభాతవార్త.**

నియోజకవర్గంలో రైతులు పండించిన పంట కి గిట్టుబాటు ధర వచ్చేవరకు ధాన్యమును నిలువ ఉంచడానికి గోదాములు ఏర్పాటు చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు తో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్ యార్డులో మోలిక వసతులు కల్పించాలన్నారు ముందుగా మార్కెట్లో ఉన్న జంగ్లింగ్ పనులు చేయాలని సూచించారు ధాన్యం ఎండబెట్టడానికి ఫ్లాట్ ఫారం, ధాన్యం నిలువ చేసుకోవడానికి రైతులకు గోదాములు ఏర్పాటు చేయాలని చూపించారు, మన పరిధిలో ఉన్న రైతులు మొబైల్ నెంబర్లను తో ఒక గ్రూపు ఏర్పాటు చేసి ఆ గ్రూపు నందు వ్యవసాయానికి సంబంధించిన పలు విషయాలు రైతులకు తెలిసే విధంగా గ్రూపులో పెట్టాలన్నారు. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ , మార్కెట్ వైస్ చైర్మన్ ప్రేమనాథ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ,మండల కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ లేజర్ షో సందర్శించిన జిల్లా కలెక్టర్



వాటర్ లేజర్ షో ను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త**

సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా పుట్టపర్తి లోని చిత్రావతి నది వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వాటర్ లేజర్ షో ను సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సందర్శించారు. పుట్టపర్తి హారతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన అద్భుతమైన లేజర్ షో ద్వారా భగవాన్ సత్య సాయి బాబా జీవిత చరిత్రను ప్రబోధిస్తున్నారు. రోజు సాయంత్రం నుండీ రాత్రి 9 గంటల వరకు ఈ లేజర్ షో నిర్వహించడం జరుగుతుంది. కలెక్టర్ వెంట అధికారులు, తదితరులు ఉన్నారు.



# సీఎం సహాయనిధి రూ. 45 లక్షల పరిహారం అందజేత



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బాలయ్య

**హిందూపురం నవంబర్ 17 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద హిందూపురం నియోజకవర్గంలో 38 మంది లబ్ధిదారులకు 45 లక్ష రూపాయల పరిహారం పత్రాలను ఎమ్మెల్యే బాలకృష్ణ సోమవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అంతకుముందు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లతో తెలుగు దేశం పార్టీ విస్తృత సమావేశం బాలకృష్ణ నిర్వహించారు. సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేస్తూ మీకు ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చాలని ఆదేశించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా నిత్యం ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఎ సురేంద్రబాబు, బాలాజీ, పట్టణ మండలాల కన్వీనర్లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో పట్టణ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ పలువురు కౌన్సిలర్లు సమావేశమయ్యారు.



ఎమ్మెల్యేతో లబ్ధిదారులు

# నేడే శ్రీ సత్యసాయి బ్రహ్మరథోత్సవం

## పచ్చటి తోరణాలతో ముస్తాబైన పుట్టపర్తి పురవీధులు

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త :**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకలను నేటి నుండి వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది వేణుగోపాల స్వామి రథోత్సవంతో జరిగే వేడుకలను ఈఏడాదినుండి శ్రీ సత్యసాయి రథోత్సవంతో ప్రారంభమవుతాయి. శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక నూతన వెండి రథాన్ని ట్రస్ట్ వర్గాలు ఏర్పాటు చేశారు. ఈ రథంలో శ్రీ సత్య సాయి విగ్రహాన్ని నిలిపి వైభవంగా పుట్టపర్తి పురవీధులలో బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. ఈ రథోత్సవం హనుమాన్ సర్కిల్ నుండి ప్రశాంతి ఉత్తర గోపురం వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన పలు సాంస్కృతిక కళాకారులు పాల్గొంటున్నారు. రథోత్సవం ప్రారంభానికి ముందు సాయి కుల్వంత్ సభా మండపంలో శ్రీ సత్య సాయి సత్యనారాయణ వ్రతాలు నిర్వహించబడతాయి, ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు, తదుపరి శ్రీ సత్యసాయి రథోత్సవం జరుగుతుంది. సాయంత్రం చిత్రావతి హారతి ఘాట్ నందు సప్త హారతులు మరియు తెప్పోత్సవం నిర్వహిస్తారు.

# హిందూపురం వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై దాడి హేయం..!

-అప్రజాస్వామిక విధానాలతో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం కావడం తథ్యం

-వైఎస్సార్‌సీపీ లక్ష్యంగా దాడులు జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారు.

-తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి




మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియాజకవర్గ సయన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త**

హిందూపురంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుండాల్లా వ్యవహరించి దాడి చేయడం హేయమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామికి విధానాలు, చంద్రబాబు పాలనా వైఫల్యాలతో ఈ ప్రభుత్వం అతి త్వరలోనే కుప్ప కూలిపోవడం ఖాయమన్నారు. హిందూపురంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై దాడి జరుగుతున్నా అడ్డుకోకుండా పోలీసులు చోద్యం చూశారని పైగా తమ పార్టీ కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు పెట్టారని వాపోయారు. అంతే కాకుండా ఆదివారం హిందూపురం బయలుదేరిన తమ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారని ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలే టీడీపీ పతనానికి నాంది పలుకుతాయన్నారు. దాడి ఘటనతో స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణను హిందూపురం ప్రజలు అసంహించుకొంటున్నారన్నారు. కేవలం రాజకీయ విమర్శ చేసినందుకే పార్టీ కార్యాలయంపై ద్వంసం చేయడం అనైతికమని దాడిని ఎమ్మెల్యే ప్రోత్సహించినట్లు స్పష్టమౌతోందన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో విపక్ష వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు అధికమయ్యాయని వాపోయారు. పరకామణి చోరీ కేసులో విచారణకు హాజరవుతున్న టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మరణిస్తే దానిపై ప్రాథమిక దర్యాప్తు కూడా పూర్తీ కాకుండానే, చివరకు పోస్టుమార్టం కూడా జరుగకముందే వైఎస్సార్‌సీపీను నిందిస్తూ టీడీపీ అనుకూల మీడియాలో విపరీతంగా దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. సతీష్‌కుమార్‌ది హత్య అని నిర్ధారించే ఆధారాలు లేకపోయినా వైఎస్సార్‌సీపీ మీద నిందలు మోపి రాజకీయంగా బురదచల్లడమే లక్ష్యంగా హత్య అంటూ కట్టుకథను ప్రచారం చేశారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆక్షేపించారు. ఈ సమావేశంలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ ఉమాపతి ఉన్నారు.

# అణువణువున సాయి నామం పులకించిన భక్తజనం

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త:**

పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో అణువణువు సత్యసాయి నామంతో మారుమ్రోగిపోయింది . సోమవారం ప్రపంచ ప్రఖ్యాత మోహన్ వీణా సృష్టికర్త అయిన పండిత్ విశ్వమోహన్ బట్ మరియు వారి బృందం నిర్వహించిన గిటార్ వాయిద్య కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. వక్రతుండ మహాకాయ అంటూ ప్రారంభించి, సాంస్కృతిక మిళితమైన స్వర జతులతో వాయిద్య బృందానికి, మోహన్ గాత్రానికి మధ్య హోరాహోరి సంగీత సమరం జరిగింది. ప్రదర్శనను వీక్షిస్తున్న భక్తులను సంగీత సంద్రంలో ముంచెత్తారు. అనంతరం ట్రస్ట్ వర్గాలు విశ్వమోహన్ బట్ బృందాన్ని సత్యసాయి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేశ విదేశీ భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.



విశ్వమోహన్ బృందాన్ని సత్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు



గిటార్ ప్రదర్శనను నిర్వహిస్తున్న విశ్వమోహన్ బృందం

# దేశం మొత్తం భక్తి తరంగాలతో నిండిపోయింది

## సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిస్ పాండే



సమావేశంలో మాట్లాడుతున్న నిమిస్ పాండే

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా దేశం మొత్తం భక్తి తరంగాలతో నిండిపోయిందని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిస్ పాండే పేర్కొన్నారు. సోమవారం సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ తో కలిసి ప్రశాంత్ నిలయంలో విలేకరితో ఆయన మాట్లాడుతూ భక్తి మరియు సత్యసాయి సంస్థలతో ఏ సంబంధము లేని అనేకమంది కొత్త భక్తులు ఇప్పుడు పుట్టపర్తికి వచ్చి ప్రేమతో సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారన్నారు ఈ పవిత్రమైన భూమి ఇప్పుడు నిజంగా స్వర్గంలో మారిందన్నారు. ఈ శత జయంతి వేడుకలు కేవలం భక్తుల కోసమే కాదని సృష్టిలో ఉన్న సమస్త జీవరాసుల కోసమని అందరి పరమ పవిత్రమైన పండుగ ఈ శతవర్ష జయంతి వేడుకలు అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన ప్రేమ తత్వం ప్రపంచ మంతట వ్యాపిస్తోందన్నారు. పిల్లలు, పెద్దలు, రాజకీయ నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాలు భేదాలు లేకుండా అందరూ స్వామి ప్రేమ ద్వారానే అనుసంధానమవుతున్నారన్నారు. ఇలాంటి వేడుకలలో భాగ్యస్వాములైనందుకు మనమందరం ఎంతో అదృష్టవంతులమన్నారు.